చైర్మన్ కార్యాలయం
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

Rc. No. 202/R & T/Rect.2/2016 తేదీ : 12.05.2016

# పత్రికా ప్రకటన

పోలీస్ విభాగంలో యస్.సి.టి. పోలీస్ కానిస్టేబుల్స్ (సివిల్),(స్త్రీలు, పురుషులు) 3816 పోస్టులు, యస్.సి.టి. పోలీస్ కానిస్టేబుల్స్ (ఏ.ఆర్)(స్త్రీలు, పురుషులు) 1267 పోస్టులకు, ప్రిజన్ & కరక్షన్ డిపార్టుమెంటులో వార్డర్ (పురుషులు) 240 పోస్టులు, వార్డర్ (స్త్రీలు) 25 పోస్టులకు రిక్రూట్‌మెంట్ కోసం నోటిఫికేషన్ Rc. No. 202/R & T/Rect.2/2016 తేదీ 22.07.2016న జారీ చేయడం జరిగింది. (800 పోస్టులు అదనం – ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్.నెం.76, ఫైనాన్స్ (హెచ్ ఆర్ 1 ప్లానింగ్ & పాలసి) డిపార్టుమెంట్, తేదీ 10.5.2017 ప్రకారం పి.సి. (సివిల్) పోస్టులు 600, పి.సి. (ఏ.ఆర్) పోస్టులు 200 అదనంగా పెంచారు). ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు సప్లిమెంటరీ నోటిఫికేషన్ 10.05.2017 తేదీన జారీ చేసింది). మొత్తం నోటిఫై చేయబడిన పోస్టులు 5348.

2. పై పోస్టులఫైనల్ రాతపరీక్షలకు 72,324 హాల్ టిక్కెట్లు జారీ చేయడం జరిగింది. పరీక్షలు 22.01.2017వ తేదీన నిర్వహించడం జరిగింది. ఫైనల్ రాతపరీక్షలకు 72,044 మంది అభ్యర్థులు హాజరయ్యారు. 279 మంది అభ్యర్థులు గైరు హాజరయ్యారు. రాతపరీక్షల్లో కోర్టుల్లో కేసు పెండింగు ఉన్న అభ్యర్థులకు తప్ప మిగిలిన వారి మార్కులను 06.02.2017వ తేదీన విడుదల చేయడం జరిగింది.

3. మొత్తం 72.044 మంది అభ్యర్థులలో 63,407 మంది యస్.సి.టి. పి.సి. (సివిల్) & వార్డన్ (స్త్రీపురుషులు) క్వాలిఫై అయ్యారు. మిగిలిన వారు క్వాలిఫై కాలేదు. యస్.సి.టి. పి.సి. (ఏ.ఆర్) (స్త్రీపురుషులు) పోస్టులకు 46,156 మంది అభ్యర్థులు క్వాలిఫై అయ్యారు.

4. ఈ ఫైనల్ రాతపరీక్ష నాలుగు కేటగిరీ పోస్టులకు నిర్వహించడం జరిగింది. 1. యస్.సి.టి. పి.సి. (సివిల్) (స్త్రీపురుషులు), 2. యస్.సి.టి. పి.సి. (ఏ.ఆర్) (స్త్రీపురుషులు), 3. వార్డర్స్ (పురుషులు, 4. వార్డర్స్ (స్త్రీలు). ఈ పోస్టులకు క్వాలిఫైంగ్ ప్రమాణాలు వేర్వేరుగా ఉన్నాయి. ఒక అభ్యర్థి యస్.సి.టి. పి.సి. (సివిల్) పోస్టుకు క్వాలిఫై కావచ్చు కాని అతని ఎత్తు 168 సెం.మీ. కన్నా తక్కువ ఉంటే వార్డర్ పోస్టుకు క్వాలిఫై కాకపోవచ్చు. అదేవిధంగా ఒక అభ్యర్థి వార్డర్ పోస్టుకు క్వాలిఫై కావచ్చు కాని అతని వయసు 24 సంవత్సరాల కన్నా ఎక్కువ ఉంటే యస్.సి.టి. పి.సి. (సివిల్)కు క్వాలిఫై కాకపోవచ్చు. అలాగే ఒక అభ్యర్థి యస్.సి.టి. పి.సి. (సివిల్)కు క్వాలిఫై కావచ్చు కాని అతను ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టులో 3 ఈవెంట్లలోను క్వాలిఫై కాకపోతే యస్‌సిటీ పి.సి. (ఏ.ఆర్)కు క్వాలిఫై కాకపోవచ్చు.

5. అందువల్ల మెరిట్ లిస్టును రెండు భాగాలుగా చేయడం జరిగింది. ఒకటి యస్‌సిటి పి.సి.(సివిల్) (స్త్రీపురుషులు) & వార్డర్ (స్త్రీపురుషులు). ఇందులో ఫైనల్ రాతపరీక్షలు 200 మార్కులు గాను, రెండవ లిస్టులో యస్‌సీటి పి.సి (ఏ.ఆర్) (స్త్రీపురుషులు) ఇందులో రాతపరీక్ష మార్కులు 50 శాతం తగ్గించి, అంటే 100 మార్కులుగాను, ఫిజికల్ ఎఫీషియన్సీ టెస్టుకు 100 మార్కులుగాను , ఆ విధంగా 200 మార్కులకు చేయడం జరిగింది.

6. మెరిట్ లిస్టులో రిజిస్ట్రేషన్ నెంబరు, పుట్టిన తేదీ, జెండరు, కులం, నాన్ క్రీమీలేయరు, మాజీ సైనికులు, ఎన్‌సీసీ, సిపీపీ, ఎమ్‌యస్‌పీ, హోంగార్డు, సిడీఐ, స్థానికులు, పోస్టు ప్రాధాన్యత, యూనిట్ ప్రాధాన్యత, యస్‌సిటీ పి.సి. (సివిల్) (స్త్రీపురుషులు) & వార్డర్స్ (స్త్రీపురుషులు) పోస్టుల ఫైనల్ రాతపరీక్ష మార్కులు, యస్‌సిటీ పి.సి. (ఏ.ఆర్) (స్త్రీపురుషులు) పోస్టుకు రాతపరీక్ష మార్కుల కాలమ్ లో 50శాతం మార్కులు అంటే 100 మార్కులకు, ఫిజికల్ ఎఫీషియన్సీ 100 మార్కులు వేర్వేరు కాలమ్‌లతో 200 మార్కులకు చేయడం జరిగింది. (మొత్తం 200 మార్కులు = రాతపరీక్ష 100 మార్కులు + పియిటి 100 మార్కులు).

7. మెరిట్ లిస్టులో ఈ సమాచారం అభ్యర్థులు పిఎంటి, పియిటి టెస్టుల సందర్భంగా ఇచ్చిన వివరాల ఆధారంగా నమోదు చేయడం జరిగింది.

8. మెరిట్ లిస్టులో యస్‌సిటీ యస్.ఐ. (సివిల్) (స్త్రీపురుషులు), యస్‌సిటీ యస్.ఐ.(ఏ.ఆర్) (స్త్రీపురుషులు), యస్‌సిటి ఆర్ యస్ఐ (యస్ఏఆర్ సిపిఎల్ & ఏపియస్‌పి) (పురుషులు) పోస్టులకు ప్రొవిజినల్ సెలెక్షన్ అయిన 402 మంది అభ్యర్థుల పేర్లను వారి సమ్మతి తీసుకుని తొలగించడం జరిగింది. డిప్లమా హోల్డర్ల విషయం పరిగణనలోకి తీసుకుని వారిని మెరిట్ లిస్టులో చేర్చడం జరిగింది. మెరిట్ ప్రకారం వారిని ప్రొవిజినల్ సెలెక్షన్ లిస్టులో కూడా పరిగణనలోకి తీసుకోవడం జరిగింది.

9. నోటిఫై చేసిన వేకెన్సీలు, రిజర్వేషన్లకు సంబంధించిన నియమనిబంధనల ప్రకారం 4 పోస్టులకు సెలెక్షన్ లిస్టును రూపొందించడం జరిగింది. నోటిఫికేషన్ లో పేర్కొన్నట్లు ఎన్‌సీసీలో ప్రయోజనాలు కోరే అభ్యర్థుల విషయంలో ఎన్‌సీసీ-సి సర్టిఫికేటు ఉన్న వారికి ప్రథమ ప్రాధాన్యం ఇవ్వబడింది. అలాంటి వారు లేని పక్షంలోనే ఎన్‌సీసీ-బి సర్టిఫికేటు పరిగణనలోకి తీసుకోవడం జరిగింది. ఎన్‌సీసీ- ఏ సర్టిఫికేటు గలవారికి తృతీయ ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. మెరిట్ లిస్టులో వారి ఏ స్థాయిలో ఉన్నప్పటికీ ఎన్‌సీసీ అభ్యర్థులకు ఈ ఆర్డర్ ఆఫ్ ప్రిఫరెన్స్ అనుసరించడం జరిగింది. అంటే ఎన్‌సీసీ-సి సర్టిఫికేటు అభ్యర్థి తక్కువ మార్కులు వచ్చినా తన కన్నా ఎక్కువ మార్కులు పొందిన ఎన్‌సీసీ -బి, ఎన్‌సీసీ-ఏ సర్టిఫికేట్ల అభ్యర్థుల కన్నా ఎక్కువ ప్రాధాన్యం పొందుతాడు.

9. నోటిఫికేషనులో పేర్కొన్న ప్రకారం ఎమ్‌యస్‌పీ (మెరిటోరియస్ స్పోర్ట్స్ పర్సన్స్) ప్రయోజనాలు పొందే అభ్యర్థుల విషయంలో కేటగిరి-1 అభ్యర్థులకు ప్రథమ ప్రాధాన్యం, అలాంటి అభ్యర్థులు లేని పక్షంలో, లేదా అలాంటి అభ్యర్థులకు ఎలాట్‌మెంట్ జరిగిన పక్షంలో, కేటగిరి-2 అభ్యర్థులకు ప్రాధాన్యం, చివరకు కేటగిరి-3 అభ్యర్థులకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. మెరిట్ లిస్టులో వారి మార్కులేమైనా సరే ఈ ఆర్డర్ ఆఫ్ ప్రిఫరెన్సును అనుసరించడం జరిగింది. అంటే ఎమ్‌యస్‌పీ కేటగిరి-1 సర్టిఫికేటు ఉన్న అభ్యర్థి తక్కువ మార్కులు పొందినా గాని, తనకన్నా ఎక్కువ మార్కులు పొందిన ఎమ్‌యస్‌పీ కేటగిరి -2, కేటగిరి-3 అభ్యర్థుల కన్నా అధిక ప్రాధాన్యం పొందుతాడు.

10. యస్‌సిటి.పి.సి. (సివిల్) (స్త్రీపురుషులు) & యస్‌సిటి పిసి (ఏ.ఆర్) (స్త్రీపురుషులు) పోస్టులకు స్థానిక రిజర్వేషన్ల నియమనిబంధనలను అనుసరించడం జరిగింది. ప్రొవిజినల్ సెలెక్షన్ లిస్టు తయారు చేస్తున్నప్పుడు అభ్యర్థులు ఇచ్చిన పోస్టు ప్రిఫరెన్సులు, యూనిట్ ప్రిఫరెన్సులు పరిగణనలోకి తీసుకోవడం జరిగింది.

11. హోంగార్డు కోటాలో ఉన్న 4 గురు అభ్యర్థులు, వారి కేసులు కోర్టులో ఉన్నందువల్ల సెలెక్షన్ లిస్టులో విత్‌హెల్డ్ చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ ఆడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ లోను హైకోర్టులోను వారి కేసుల విచారణ పూర్తయ్యే వరకు విత్‌హెల్డ్ చేయడం జరుగుతంది.

12. నోటిఫై చేసిన 5348 వేకెన్సీలలో 5128 వేకెన్సీలను భర్తీ చేయడం జరిగింది. ఇందులో 1365 మంది మహిళలు ఉన్నారు.

13. యస్‌సిటి పి.సి. (సివిల్) (స్త్రీపురుషులు) పోస్టులకు 3816 వేకెన్సీలలో 3692 వేకెన్సీలు భర్తీ చేయడం జరిగింది. ఇందులో 1150 మంది మహిళలు ఉన్నారు.

14. యస్‌సిటి. పి.సి.(ఏ.ఆర్) (స్త్రీపురుషులు) పోస్టులకు నోటిఫై చేసిన 1267 వేకెన్సీలలో 1171 వేకెన్సీలు భర్తీ చేయడం జరిగింది. ఇందులో 190 మంది మహిళలున్నారు.

15. వార్డర్ (పురుషులు) పోస్టులకు నోటిఫై చేసిన 240 పోస్టులన్నీ భర్తీ చేయడం జరిగింది.

16. వార్డర్ (స్త్రీలు) పోస్టులకు నోటిఫై చేసిన 25 పోస్టులన్నీ భర్తీ చేయడం జరిగింది.

17. పైన పేర్కొన్న 4 కేటగిరీ పోస్టులకు సంబంధించిన ప్రొవిజినల్ సెలెక్షన్ లిస్టు వెబ్ సైటు recruitment.appolice.gov.in లో అప్‌లోడ్ చేయడం జరిగింది. వివిధ కేటగిరీలలో పై పోస్టులకు సంబంధించి కటాఫ్ మార్కులను కూడా అభ్యర్థుల కోసం సైటులో ఉంచడం జరిగింది.

18. పి.యం.టి., పి.యి.టి. టెస్టులు 13.05.2017వ తేదీ నుంచి నిర్వహించబడిన 13 జిల్లా పోలీసు కార్యాలయాల్లోను హెల్ప్ డెస్కులు పనిచేస్తున్నాయి. ఏవయినా సమస్యలున్న అభ్యర్థులు హెల్ప్ డెస్కులకు వెళ్ళి తమ సమస్యలను నివేదించవచ్చు. స్టేట్ లెవెల్ రిక్రూట్‌మెంట్ బోర్డును కూడా వారు హెల్ప్ లైన్ నెంబరు 9441450639 ఫోన్ నెంబరు ద్వారా లేదా "aoslprbap@gmail.com" ఈ మెయిలు ద్వారా సంప్రదించవచ్చు.

అతుల్ సింగ్ ఐ.పి.యస్
చైర్మన్
స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డ్
ఆంధ్రప్రదేశ్